
బొండపల్లి: అంబటివలస సంతోషిమాత ఆలయ ఆవరణలో ప్రత్యేక అలంకరణలో దుర్గాదేవి


జామి: అలమండలో మహిషాసురమర్దినిగా దుర్గామాత


చీపురుపల్లి: మహిషాసురమర్దినిగా మానసాదేవి నాగశక్తి


శృంగవరపుకోట: ధర్మవరం గ్రామంలో పూజలందుకుంటున్న దుర్గమ్మ


లక్కవరపుకోట: ప్రత్యేక అలంకరణలో దుర్గమ్మ

మహిషాసురమర్దినిగా దుర్గమ్మ

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు పదో రోజున మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. వాడవాడలా వెలిసిన దుర్గమ్మ మంటపాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల సామూహిక కుంకుమ పూజలు, ప్రత్యేక హోమాలు చేపట్టారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


గజపతినగరం: పురిటిపెంటలో దుర్గామాతకు సారెను ఊరేగింపుగా తీసుకు వెళ్తున్న భక్తులు

క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ


పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ ఏఆర్ దామోదర్

దత్తిరాజేరు: పెదమానాపురం పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఏఆర్ దామోదర్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను, చట్టాలను అనుసరించి వాహన యాజమానులకు అప్పగించాలని సూచించారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం


సన్మానం అందుకున్న కిరణ్‌తో విద్యార్థులు, గ్రామస్తులు

దత్తిరాజేరు: మండలంలోని వంగర ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలు పనిచేసి బదిలీపై వెళ్లిపోతున్న ఉపాధ్యాయుడు కిరణ్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు బుధవారం పాఠశాల ఆవరణలో సన్మానించారు. బదిలీ ప్రాంతంలో కూడా మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా గ్రామస్తులు ఆకాంక్షించారు.

రీ సర్వేపై అవగాహన


ఎం.శింగవరంలో రీ సర్వేపై ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

వేపాడ: మండలంలోని మైచర్ల శింగవరంలో భూముల రీసర్వేపై తహసీల్దార్ జె.రాములమ్మ నేతృత్వంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెవెన్యూ పరమైన సమస్యలున్నప్పుడు ఆధారాలు చూపించి రీ సర్వే చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఎంపీటీసీ సభ్యురాలు గొంప తులసి, ఎం.శరబన్నదొర, గ్గళ్ల రామచంద్రుడు మాస్టారు, నక్క రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో పోరాడాలి


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ రమణ

వేపాడ: కార్మికులు ఐకమత్యంతో పోరాడి హక్కులు సాధించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ రమణ అన్నారు. పూర్వ జిల్లా కార్యదర్శి చల్లా జగన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం సీఐటీయూ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీ రమణ మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. ఎడాదికి 100 రోజులు పనిచేసిన వాళ్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అప్పారావు, వీఆర్‌ఏలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముర్రుపాలు తాగించాలి

గంట్యాడ: పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలని సీడీపీఓ డి.ఉమాభారతి అన్నా రు. మండలంలోని కొర్లాంలో రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు, స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముర్రుపాలే బిడ్డకు మొదటి టీకా అన్నారు. అలాగే తల్లీబిడ్డకు మధ్య అనుబంధం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హేమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ, బంగారు బాబు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన


జామి: జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు


శృంగవరపుకోట: గోపాలపల్లిలో రైతులతో కలసి ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

జామి: మండల కేంద్రంలోని రైతుసేవా కేంద్రంలో ఏఓ పూర్ణిమ ఆధ్వర్యంలో రైతులకు జీఎస్టీ తగ్గింపుపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతన జీఎస్టీ శ్లాబుల వల్ల వ్యవసాయ పరికరాలు, యంత్రాలు, ట్రాక్టర్లపై ఎంతెంత ధరలు తగ్గినదీ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ టి.శ్వేత, డిప్యూటీ కమిషనర్ భాగ్యలక్ష్మి వివరించారు. ట్రాక్టర్ల విడిభాగాలపై 18 శాతం ఉన్న జీఎస్టీ ఐదు శాతానికి తగ్గించారన్నారు. దీంతో సన్న, చిన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నరసింహం, ఏఓ పూర్ణిమ, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన తప్పనిసరి

మెరకముడిదాం: జీఎస్టీ తగ్గింపుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ గొర్లె భాస్కరరావు అన్నారు. మండలంలోని గర్భాం పలువురు దుకాణదారులకు జీఎస్టీ తగ్గింపుపై బుధవారం అవగాహన కల్పించారు. తగ్గింపు ధరలు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గర్భాం ఈఓ విశ్వనాథం, పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


మెరకముడిదాం: దుకాణదారులకు జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ భాస్కరరావు, సిబ్బంది


లక్కవరపుకోట: అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఓ హరికృష్ణ


వేపాడ: జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

అవగాహన ర్యాలీలు..

శృంగవరపుకోట: ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ శ్లాబు తగ్గించిన నేపథ్యంలో ఏఓ కె. రవీంద్ర నేతృత్వంలో మండలంలోని గోపాలపల్లి, శివరామరాజుపేట గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ట్రాక్టర్లు, యంత్ర పరికరాలపై ఉన్న జీఎస్టీని 12 నుంచి ఐదు శాతానికి తగ్గించారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సతీష్, పశు సంవర్ధకశాఖ ఎ.డి చలపతిరావు, పశువైద్యాధికారి రామ్‌కుమార్, గోపాలపల్లి సర్పంచ్ మహేష్, శివరామరాజుపేట సర్పంచ్ ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

కొట్యాడలో..

లక్కవరపుకోట: మండలంలోని కొట్యాడలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎంపీఏ దొర ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఓ హరికృష్ణ మాట్లాడుతూ..వ్యవసాయ సంబంధిత పరికరాలపై జీఎస్టీ బాగా తగ్గిందన్నారు. అలాగే నిత్యావసర సరుకుల ధరలు కూడా తగ్గాయని చెప్పారు. కొనుగోలుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అవగాహన

వేపాడ: మండల కేంద్రంలోని రైతుసేవా కేంద్రం వద్ద ఏఓ స్వాతి జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. వ్యవసాయ పరికరాల ధరలు బాగా తగ్గాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

దసరా సందడి..


ఎస్.కోట: బజార్‌లో జనం కోలాహలం

శృంగవరపుకోట: దసరా పండుగ నేపథ్యంలో పట్టణం సందడిగా మారింది. గురువారం దశమి పూజలు చేసేందుకు ప్రజలంతా సిద్ధం కావడంతో బుధవారం సాయంత్రం పట్టణంలోని మార్కెట్ కోలాహలంగా మారింది. పూలు, పండ్లు, నిమ్మకాయలు, కొబ్బరికాయలు, దిష్టిబొమ్మలు, పూసల దండలు, డెకరేషన్ మెటీరియల్, ప్లాస్టిక్ ఊలు, పూలదండలకు గిరాకీ నెలకొంది. ఒక్కో కొబ్బరికాయ 40 రూపాయలు పలికింది. అరటిపళ్లు డజను 60 రూపాయలకు విక్రయించారు. అలాగే నిమ్మకాలు, నల్లజీడి పిక్కలు, పసుపు, కుంకుమలు, సిందూరం, పత్రి, గృహోపకరణాల విక్రయాలు జోరుగా జరిగాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం గృహోపకరణాలపై జీఎస్టీ తగ్గించడం వ్యాపారానికి ఊతమిచ్చింది.

కొత్తవలసలో సందడి..

కొత్తవలస: మండల కేంద్రంలో గల మూడు రోడ్ల జంక్షన్ కొనుగోలుదారులతో సందడిగా మారింది. దసరా నేపథ్యంలో పూలు, పండ్లు, నిమ్మకాలు, నల్లజీడి పిక్కలు, దిష్టి దండల విక్రయాలు జోరుగా సాగాయి. పూలు, పండ్ల ధరలు ఆకాశాన్నంటడంతో కొనుగోలుకు చుక్కలు కనిపించాయి.


కొత్తవలస: మూడు రోడ్ల జంక్షన్‌లో పూల దండలు, పండ్ల విక్రయాలు

బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం


ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పదకొండు మంది సభ్యులతో ఆలయ కమిటీని నియమిస్తూ కొద్ది రోజుల కిందట దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ జి.శ్యామ్ ప్రసాద్ నేతృత్వంలో స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆవరణలో సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా గవిడి నాగరాజును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఈఓ ఎస్.నానాజీబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, రౌతు కామునాయుడు పాల్గొన్నారు.

ప్రజలందరిపై అమ్మ అనుగ్రహం

- దుర్గమ్మను దర్శించుకున్న జెడ్పీ చైర్మన్


దుర్గమ్మ సన్నిధిలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, తదితరులు

శృంగవరపుకోట: 'కోట'లో కొలువుదీరిన దుర్గమ్మను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుతో కలిసి బుధవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహక కమిటీ చైర్మన్ కె.రామరాజు వీరికి స్వాగతం పలికి పూజలు చేయించారు. అనంతరం వీరికి అమ్మవారి శేషవస్త్రాలు, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్.కోట మండల అధ్యక్షులు మోపాడ కుమార్, లక్కవరపుకోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, ఎస్.కోట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ,, వాకాడ రాంబాబు, షేక్ రహ్మాన్, మండలానికి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ హక్కుదారుల నుంచే ఆస్తులు కొనుగోలు చేయాలి

- జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు


రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు

చీపురుపల్లి: భూములు, ఇతర ఆస్తులు కొనుగోలు చేసినప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని, సంపూర్ణ హక్కుదారుల నుంచి మాత్రమే ఆస్తులు కొనుగోలు చేసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు స్పష్టం చేశారు. పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంపూర్ణ హక్కులు కలిగిన వ్యక్తుల నుంచి చేసుకున్న రిజిస్ట్రేషన్లు మాత్రమే చెల్లుబాటవుతాయని చెప్పారు. ఏవైనా ఆస్తులు కొనుగోలు చేసినప్పుడు డాక్యుమెంట్లుతో పాటు స్థానికుల నుంచి వివరాలు తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. చీపురుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 15.56 కోట్ల రెవెన్యూ లక్ష్యం ఉందన్నారు. అందులో భాగంగానే సెప్టెంబర్ నెల ముగిసే సమయానికి రెవెన్యూ లక్ష్యం రూ.7.55 కోట్లు కాగా ఇంతవరకు రూ.7.47 కోట్లు రెవెన్యూ వచ్చిందని తెలిపారు. లక్ష్యాల సాధనలో చీపురుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సంతృప్తికర స్థాయిలో ఉందన్నారు. అయితే ఆస్తులు కొనుగోలు చేసే సమయంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్న మార్కెట్ విలువతో సంబంధం లేకుండా ఏ ధరతో ఆస్తులు కొనుగోలు చేస్తున్నారో అదే ధరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు. అగ్రిమెంట్లు, లీజు అగ్రిమెంట్లు సైతం రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఉభయవర్గాలకు ఎంతో మంచిదని చెప్పారు. ఇంటి స్థలాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా సర్వే నంబర్ సరి చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లోనే సరుకులు అందించాలి

వేపాడ: గిరిజన గ్రామాల్లోనే నిత్యావసర సరుకులు అందించాలని ఏపీ రైతు సంఘ జిల్లా నాయకుడు చల్లా జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కరకవలస గ్రామంలో మారిక గిరిజనులతో కలిసి బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరకవలస పంచాయతీ శివారు మారిక గిరిజనులు 11 కిలోమీటర్ల మేర కొండదిగి కరకవలస వచ్చి సరుకులు తీసుకోవాల్సి వస్తోందన్నారు. అధికారులు స్పందించి మారికలోనే రేషన్ సరుకులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.


కరకవలసలో ర్యాలీ నిర్వహిస్తున్న చల్లా జగన్, తదితరులు